



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం, అక్టోబరు 9, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-


## పరస్పర విమర్శ లేనా?...

# ప్రజా సమస్యలు పట్టవా?

**మునుగోడు ఉప ఎన్నికల ప్రచారం లో మాటల తూటాలు**

**అధికార పార్టీని టార్గెట్ చేస్తున్న బిజెపి**

**బిజెపి అభ్యర్థి లక్ష్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ విమర్శనాస్త్రాలు**

**ఎక్కడ కూడా ప్రస్తావనకు రాని ప్రజా సమస్యలు**

**హుజురాబాద్ ఎన్నికల సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజా సమస్యల పరిష్కారం**

**వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి**



మునుగోడు ఉప ఎన్నికల ప్రచార పర్వంలో పరస్పర విమర్శ లే తప్ప, ప్రజా సమస్యల అన్నవి ఎక్కడ ప్రస్తావనకు రావడం లేదు. అధికార బీఆర్ఎస్ ను బిజెపి టార్గెట్ చేస్తుండగా, బిజెపి అభ్యర్థిని, అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు లక్ష్యంగా చేసుకొని విమర్శలను గుప్పిస్తున్నారు. బిజెపి అభ్యర్థి కేవలం ప్యాకేజీ కోసమే అమ్ముడుపోయి, ప్రజలపై ఉప ఎన్నికలను రుద్దారని టిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే మునుగోడు అభివృద్ధిని అధికార బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేయడం వల్లే, మునుగోడు అభివృద్ధి కోసమే తన పదవిని త్యాగం చేశానని బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి చెబుతున్నారు. తాను రాజీనామా చేశాకే, చౌటుప్పల్... తంగడపల్లి రోడ్డు నిర్మాణం జరిగిందని, గట్టుప్పల్ మండలం ఏర్పాటుకు ప్రభుత్వం జీవో జారీ చేసిందని, మూడేళ్ల అనంతరం వృద్ధాప్య పింఛన్ల మంజూరు వంటి అంశాలను ప్రస్తావిస్తూ ఆయన ప్రజల్లోకి వెళ్తున్నారు. అయితే ప్రధాన పార్టీలు ఎన్ని చెబుతున్నా... మునుగోడు నియోజకవర్గ జీవన ప్రమాణాలను మార్చే రాచకొండ ఎత్తిపోతల పథకం, చర్లగూడెం ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్య, ప్రధాన రహదారుల అభివృద్ధి, గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, పట్టణ కేంద్రాల మౌలిక వసతుల ఆధునీకరణ వంటి అంశాల గురించి నిర్దిష్టమైన ప్రణాళికను వెల్లడించలేకపోతున్నాయన్న విమర్శలు లేకపోలేదు. ప్రజా సమస్యల గురించి ప్రధానంగా చర్చించాల్సిన ప్రధాన పార్టీల అభ్యర్థులు వాటిని విస్మరించి, కేవలం ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటూ... ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నాన్ని చేస్తున్నారన్న ఏవగింపు ప్రజల్లో కనిపిస్తుంది. రాచకొండ ప్రాంతంలో సాగునీటి ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్మించి, ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. అలాగే రాచకొండ ప్రాంతాన్ని ఫిలిం సిటీగా అభివృద్ధి చేయడం ద్వారా, ఈ ప్రాంత ముఖచిత్రమే మారిపోతుందని చెప్పుకు వచ్చారు. కానీ నేటి వరకు సాగునీటి ఎత్తిపోతల ప్రాజెక్టు కానీ, ఫిలిం సిటీ నిర్మాణానికి అసలు అడుగులే పడలేదు. ఇకపోతే, డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా శివన్న గూడెం రిజర్వాయర్ నిర్మాణం కోసం చర్లగూడెం, కిష్టాపూర్ గ్రామాల ప్రజలు తమ భూములను కోల్పోయారు. తమకు మెరుగైన నష్ట పరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని నెలలుగా రిలే నిరాహార దీక్షలను చేస్తున్నారు. అయినా ప్రభుత్వ పెద్దలలో చలనం లేకుండా పోయింది. ఉప ఎన్నికల సమయంలోనైనా వారికి ఊరట లభిస్తుందని అందరూ భావించారు. కానీ చర్లగూడెం, కిష్టాపూర్ భూనిర్వాసితుల డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం పెద్దగా చొరవ చూపిన దాఖలాలు లేవు. ఇక గ్రామాలలో మౌలిక వసతులు అధ్వానంగా ఉన్నాయి. అయినా మౌలిక వసతుల కల్పన కోసం ప్రధాన పార్టీలు నిర్దిష్టమైన హామీలు ఇవ్వకపోవడంవారి చిత్తశుద్ధిని శంకించే విధంగా చేస్తుంది. చౌటుప్పల్, చండూరు మున్సిపాలిటీలతోపాటు, సంస్థాన్ నారాయణపురం వంటి మేజర్ గ్రామపంచాయతీలలో మౌలిక వసతులను ఆధునీకరించాల్సిన అవసరం ఎంతో ఉంది. అయినా వాటి గురించి ప్రస్తావించే నాధుడే లేకుండా పోయారు. హుజురాబాద్ ఉప ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ పరిధిలో పెద్ద ఎత్తున గ్రామాలను అనుసంధానించే రోడ్లను అభివృద్ధి చేయడంతో పాటు, మహిళలకు కమ్యూనిటీ భవనాల నిర్మాణము, ప్రభుత్వ పథకాలు వెల్లువలా ప్రవహించాయి. కానీ ఉప మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా, అధికార పార్టీ తన వ్యూహాన్ని మార్చుకున్నట్లు కనిపిస్తోంది. హుజురాబాద్ లో తగిలిన ఎదురుదెబ్బను దృష్టిలో పెట్టుకొని , మునుగోడు నియోజకవర్గంలో అధికార పార్టీ అభివృద్ధి పనులకు దూరంగా ఉంది . అభివృద్ధి కోసమే రాజీనామా చేశానని చెబుతున్న బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి వాదనను ప్రజలు బలంగా విశ్వసించే ప్రమాదం ఉందన్న భయంతోనో ఏమో కానీ ఒక్క చౌటుప్పల్ తంగడపల్లి రోడ్డు మినహాయిస్తే, ఉప ఎన్నికల సందర్భంగా కొత్తగా చేపట్టిన అభివృద్ధి పనులు అంటూ ఏమీ లేకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఉప ఎన్నిక సందర్భంగా ఎంతో అభివృద్ధిని ఆశించిన నియోజకవర్గ ప్రజలు, అధికార పార్టీ ఎత్తుగడను చూసి తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్నారు. హుజురాబాద్ కు ఒక నీతి, మునుగోడుకు మరొక నీతా?అంటూ ప్రశ్నిస్తూనే, తమ పట్ల ఈ సవతి తల్లి ప్రేమ ఎందుకు అని నిలదీస్తున్నారు. దీనికి అధికార పార్టీ పెద్దలు సమాధానం చెప్పుకోలేక తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి మునుగోడు లో ప్రచారం నిర్వహిస్తున్న నేతలకు ఎదురు కానుంది!.

# మునుగోడుతో కేసీఆర్ వెన్నులో వణుకు

**అక్రమాలు చేస్తుంటే ఈడీ చూస్తూ ఊరుకోవాలా?**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**



హైదరాబాద్ : ముఖ్యమంత్రి కేసీఆర్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. కేసీఆర్ తన ఫాంహౌస్‌లో క్షుద్రపూజలు చేస్తున్నారని, ప్రతి మూడు నెలలకోసారి నల్లపిల్లితో ఈ పూజలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆ ప్రాంతంలో ఇప్పటివరకు ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా మృతి చెందారని, ఆ కేసులను ఇప్పటికీ బయటికి రానివ్వలేదని అన్నారు. ఒక తాంత్రికుడి సలహాల మేరకే కేసీఆర్ పనిచేస్తున్నారని తెలిపారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎసగా మార్చడం, ఏడేళ్లుగా సచివాలయాలయానికి వెళ్లకపోవడం, ఉన్న భవనాన్ని కూల్చివేయడం వంటివన్నీ ఆ తాంత్రికుడి సలహాల మేరకే చేశారని అన్నారు. కేసీఆర్ క్షుద్రపూజల గురించి తనకు ఓ స్వామిజీ చెప్పారన్నారు. స్వామీజీతో ఆ తాంత్రికుడే ఈ విషయాన్ని చెప్పాడని తెలిపారు. స్వామిజీలు, వేద పండితులతోపాటు సమాజ హితం కోరేవాళ్లంతా కేసీఆర్ క్షుద్రపూజల నుండి తెలంగాణను కాపాడాలని వేడుకుంటున్నానన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సంజయ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ స్వలాభం కోసం ఎంతకైనా దిగజారుతారని, ఆయనకు ప్రజల మీద, దేవుడి మీద నమ్మకం లేదని ఆరోపించారు. ఫాంహౌసలో క్షుద్రపూజల అనంతరం ఆ ద్రవ్యాలను కాళేశ్వరం నీళ్లలో కలిపారని, పైకి మాత్రం కాళేశ్వరం ప్రాజెక్టును పరిశీలించేందుకు వెళుతున్నానని చెప్పారని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రగతి భవన్ దాటి బయటకు వెళ్లకపోవడానికి కూడా తాంత్రికుడే కారణమన్నారు.



# హైదరాబాద్‌లో భారీ వర్షం

## షేక్‌పేటలో 13.6 సెంటీమీటర్లు

## హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్ : హైదరాబాద్‌లో శనివారం సాయంత్రం వరుణుడు ఉన్నట్టుండి ఒక్కసారిగా ప్రతాపం చూపించాడు. సాయంత్రం భారీ వర్షం కురిసింది. షేక్‌పేట, మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, జూబ్లీహిల్స్ ప్రాంతాలు అత్యధికంగా ప్రభావితమయ్యాయి.

**మూడురోజులపాటు వర్షాలు**

రాష్ట్రంలో ఆదివారం నుంచి మూడురోజులపాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. దక్షిణ, ఆగ్నేయ దిశల నుంచి తెలంగాణ వైపు గాలులు దిగువస్థాయిలో వీస్తున్నాయని చెప్పారు. తిరోగమనంలో ఉన్న నైరుతి రుతుపవనాల ప్రభావంతో ఈ నెల 11 వరకు పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నది. హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.



# బీసీ అభ్యర్థిని బీఎస్పీ ప్రకటించడం అభినందనీయం

**ఒకే సామాజిక వర్గానికి పెద్ద పీట వేసిన ప్రధాన పార్టీలు**

**బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం, బీసీ అభ్యర్థికి టికెట్‌ను కేటాయిస్తుందని అందరూ భావించారు**

**బడుగుల మనోభావాలను గౌరవించిన బీఎస్పీ**

**బీఎస్పీ అభ్యర్థికి బీసీ సంఘాలన్నీ మద్దతు ప్రకటించాలి**

**బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బద్దుల శ్రీధర్ యాదవ్**

**( వార్త మిర్రర్ ప్రతినిధి - మునుగోడు)**

మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికలో ప్రధాన పార్టీలన్నీ ఒకే సామాజిక వర్గానికి టికెట్లను కేటాయించగా, బీఎస్పీ నాయకత్వం మాత్రం... మెజార్టీ ఓటర్లైన బడుగుల మనోభావాలను గౌరవిస్తూ బీసీ అభ్యర్థికి టికెట్ ను కేటాయించడం అభినందనీయమని బీసీ రాష్ట్ర అధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బద్దుల శ్రీధర్ యాదవ్ అన్నారు. బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మునుగోడు ప్రజలకు ముందు హామీ ఇచ్చినట్లుగానే బీసీ అభ్యర్థికి టికెట్ ను కేటాయించి, మెజారిటీ ప్రజల మనోభావాలను గౌరవించారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఒకే సామాజిక వర్గానికి టికెట్లను కేటాయించిన నేపథ్యంలో, టిఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ గా రూపాంతరం చెందిన అధికార పార్టీ, నియోజకవర్గ పరిధిలో 67 శాతం ఓట్లు కలిగిన బీసీ నేతలకు టికెట్ కేటాయిస్తుందని అందరూ భావించారన్నారు. అయితే బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం మాత్రం బడుగుల నేతల అభ్యర్థిత్వాన్ని పరిగణలోకి తీసుకోకుండా , ఆధిపత్య కులానికి చెందిన వ్యక్తికే టికెట్ ను కేటాయించడం విడ్డూరంగా ఉందని బద్దుల శ్రీధర్ యాదవ్ విమర్శించారు. మునుగోడు నియోజకవర్గ అధికార పార్టీ టికెట్ ను మొదటి నుంచి ఆశిస్తూ వచ్చిన బిసి నేతలు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ లను కాదని, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి టికెట్ కేటాయించడం ద్వారా బీసీ వ్యతిరేక విధానమే, తమ నినాదం అన్నట్లు అధికార పార్టీ వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ అభ్యర్థిని మునుగోడు బరిలో నిలిపిన బీఎస్పీ అభ్యర్థికి బడుగు బలహీన వర్గాల ప్రజలు, బీసీ సంఘాల నాయకులు మద్దతు నిచ్చి గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్నదని అన్నారు. బీసీ సంఘాలన్నీ కలిపి ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దించాలనే ప్రతిపాదనను విరమించుకొని, బీఎస్పీకి చెందిన బీసీ అభ్యర్థికి బాహాటంగా మద్దతును ప్రకటించడం ద్వారా బీసీ వాదాన్ని మరింత బలోపేతం చేయాలని బద్దుల శ్రీధర్ యాదవ్ సూచించారు.


విజయదశమి శుభాకాంక్షలతో...

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

వార్త మిర్రర్ న్యూస్ ఛానల్

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జ్

919949222450

# బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి: డాక్టర్ పత్యా నాయక్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 8 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధి అమనగల్ అభివృద్ధి కీ బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉన్నదని బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ కన్వీనర్ డాక్టర్ పత్య నాయక్ చెప్పడం జరిగింది అమనగల్ మార్కెట్ యార్డ్ లో ఇంటిగ్రెటెడ్ మార్కెట్ యాడ్ నిర్మాణం లోకల్ రాజకీయం కారణంగా లేట్ అయిందని గతంలో పని దక్కించుకున్న కాంట్రాక్టు స్థానిక రాజకీయ ఒత్తిళ్లకు భయపడి పని చేయకుంటే మళ్లీ టెండర్ పిలవడం జరిందని ఆమనగల్ జూనియర్ కాలేజ్ బిల్డింగ్ టెండర్లు అయిపోయాని వర్షం కారణంగా పని ఆలస్యం అవుతుందని వర్షం వల్ల కాలేజీ గ్రౌండ్ మిషనరీ దిగుతున్న దం వలన కాలేజీ భవనం లేటవుతుంది వర్షం తగ్గిన వెంటనే కాలేజీ భవనం పనులు ప్రారంభమవుతాయి అదేవిధంగా కోటి రూపాయలతో నిర్మితమవుతున్న మోడల్ గ్రంథాలయం పనులు త్వరలోనే పూర్తవుతాయి షాపింగ్ కాంప్లెక్స్ పనులు కూడా అతి త్వరలోనే చిరు వ్యాపారులకు శుభవార్త చెప్పబోతున్నానము ఏం చేసినా ఆమనగల్ అభివృద్ధి భారత రాష్ట్ర సమితి తోనే సాధ్యం ఇది నిజం జంగారెడ్డి పల్లి నుండి తలకొండపల్లి రోడ్డు వరకు రోడ్డు పనులు కూడా వెంటనే ప్రారంభమవుతాయి టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆమనగల్ ఖచ్చితంగా అభివృద్ధి చేస్తాం సుమారు మార్చిలోపు అన్ని పనులు పూర్తవుతాయని అమనగల్ బి ఆర్ ఎస్ మునిసిపల్ అధ్యక్షులు పత్య



నాయక్ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం లో సినియర్ నాయకులు రామకృష్ణ ఎంపిటిసి కుమార్ చుక్కనిరంజన్ ఇనుముల రమేష్ సాయిలు భీమయ్యా అఫ్సర్ జంగయ్యా పాల్గొన్నారు

# మునుగోడు ఉప ఎన్నికల్లో గొల్ల కురుమలు కేసీఆర్‌కు బుద్ధి చెపుతారు

### టీపీసీసి మెంబర్ ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య



యాదాద్రి వార్త మిర్రర్ : కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని కూని చేసే విధంగా దుర్మార్గమైన పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ కేవలం ఎన్నికల కోసమే స్కీములు తీసుకొస్తున్నారని తెలిపారు. గొల్ల కురుమలు గొప్ప వాళ్ళని చెబుతూనే వారిని తడి గుడ్డతో గొంతులు కోస్తున్నారని అన్నారు. కురుమల స్కీములో అన్ని మోసాలు జరుగుతున్నాయని గొల్ల కురుమలకు న్యాయం జరగలేదన్నారు. గొర్ల కోసం డాక్టర్ల కు,కమీషన్లకు,రవాణాకు అయ్యే ఖర్చులే ఎక్కువ అని అన్నారు. గొల్ల కురుమలకు న్యాయం చేయకుండా మునుగోడు ఎన్నికల కోసం మే ఈ నాటకాలు ఆడుతున్నారని అన్నారు. తెలంగాణలో మరోసారి గొల్ల కురుమలను మోసం చేయనున్నారని తెలిపారు. ఉప ఎన్నికలు వచ్చాయన్న కారణంతో గొల్ల కురుమలకు స్కీము తీసుకుని వచ్చి మరోసారి మోసం చేయనున్నారని తెలిపారు. ఎక్కడ ఎలక్షన్లు వచ్చిన ఎక్కడ బై ఎలక్షన్ వచ్చినా కొత్త స్కీములు పెట్టి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు హుజరాబాద్ లో ఉప ఎన్నికల కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారాని అన్నారు.. దళిత బంధు పథకంన్నీ మేము స్వాగతిస్తున్నమని,తెలంగాణ రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో మాత్రమే దళిత బందు ఇవ్వడం బాధాకరమని తెలంగాణ రాష్ట్రం మొత్తం దళిత బంధు ఇవ్వాలని కోరారు. ఎలక్షన్లలో ఓట్లు దండుకోవడం కోసమే ఈ నాటకాలు ఆడుతూ గొల్ల కురుమలను మోసం చేస్తున్నారని అన్నారు. ఎలక్షన్లో అన్ని స్కీములు ఇస్తామని చెప్పి ఎలక్షన్లు అయిపోయాక ఏ స్కీం కేసీఆర్ ఇవ్వడాని అన్నారు. మునుగోడు లో కేసీఆర్ ను ప్రజలు బొంద పెడతారని అన్నారు మునుగోడులో గొల్ల కురుమలే కేసీఆర్ కు బుద్ధి చెప్తారని తెలిపారు. తెలంగాణ రాష్టంలో మొత్తం గొల్ల కురుమల కోసం నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. బీర్ల ఐయిలయ్య

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 8 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని చౌదరిపల్లి గ్రామానికి చెందిన సాటు యాదమ్మ ఇటీవల పాము కాటుకుగురై ఆస్పత్రిలో చికిత్స పొంది తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న యాదమ్మకు ఐక్యతా పౌండేషన్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చి ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందజేసిన ఐదు వేల రూపాయలను శనివారం ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు.ఢీబ్బల .వెంకటయ్య మల్లయ్య.చంద్రశేఖర్ .కొండల్ బాధితురాలిని. పరమార్శించి చైర్మెన్.అందజేసిన ఐదు వేల రూపాయలను అందించారు బాధితురాలికి .అన్ని విధాలుగా. అండగా ఉంటామని భరోసా కల్పించారు ఈ క్రమంలో జగన్. శ్రీశైలం.తోపాటు తదితరులున్నారు



# ఐ ఐ టి లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మానించి ఆర్థిక సాయం అందించిన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

### జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్



కడ్తాల్ వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 8 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని పెద్ద వేముల తండా కు చెందిన ముగ్గురు జాతీయస్థాయిలో ఐఐటి,నీట్ లో స్థానం సంపాదించుకున్న పెద్ద వేములోని బాయి తండాకు చెందిన ముగ్గురు విద్యార్థినిలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 15000 రూపాయల ఆర్థిక సాయం చేయగా, కౌన్సిల్ ఫర్ రెవల్యూషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మారెడ్డి 15000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు హనుమాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతినెల రెండవ శనివారం స్వామివారి వ్రతము మరియు పూజా కార్యక్రమం జరుగుతోంది. అయితే ఈ శనివారం స్వామి వారి పూజ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ అండ్ చీఫ్ ఇంజనీరింగ్ ఎం గోపాల్ నాయక్ పాల్గొన్నారు. ఆయనతోపాటు గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ కూడ పూజలో పాల్గొన్నారు. పూజ అనంతరం మండలంలోని పెద్దవేములోని బాయి తండాకు చెందిన ముగ్గురు విద్యార్థినిలు ఉమేశ్వరికి,శాలిని, రోహిణిలను సన్మానించి,జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000వేల రూపాయల చొప్పున ముగ్గురికి 15000 వేల రూపాయల ఆర్థిక సాయం చేయగా కౌన్సిల్ ఫర్ రెవల్యూషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మారెడ్డి 5000 చొప్పున ముగ్గురికి 15000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఉమేశ్వరి జాతీయస్థాయి ఐ ఐ టి లో వికలాంగుల కోటలో రెండో ర్యాంక్ సాధించగా, జాతీయస్థాయిలో నీట్ లో అక్కాచెల్లెళ్లు శాలిని, రోహిణిలు స్థానం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ కడ్తాల్ మండలంలోని పెద్ద వేములోని వాయి తండాకు చెందిన ముగ్గురు విద్యార్థులు జాతీయస్థాయిలో ర్యాంకు సంపాదించడం సంతోషకరంగా ఉందని తెలిపారు ఇదే స్థాయిలో ముందు ముందు కూడా ఎన్నో ర్యాంకులు సాధించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ జడ్పిటిసి విజితా రెడ్డి, సర్పంచులు శంకర్, లక్ష్మీ నరసింహారెడ్డి, డైరెక్టర్ సేవ్య నాయక్,ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డిఉపసర్పంచ్ రామకృష్ణ శారద పాండు, స్వాతి గోపి,పాండు భీమన్ యాదయ్య పర్వతాలు రాఘవచారి అంజి నాయకులు కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య నర్సింహా శ్రీరాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచంలోనే అత్యంత అవినీతిపరులు మోడీ అమిత్ షాలు: మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

**దేశ రాజకీయాలకు కేసీఆర్ వస్తే**

**బిజెపికి ప్రమాదమని మోడీ అమిత్ షాలు మునుగోడు ఉప ఎన్నికకు బీజం వేశారు**

**మునుగోడు లో బిజెపి ఎన్ని రాజకీయాలు చేసినా టిఆర్ఎస్ గెలుపుని ఆపలేరు**



చౌటుప్పల్, వార్త మిర్రర్: 15 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ ఒక లక్ష 70 వేలకోట్ల రూపాయలకు వేలం పాటలో 2 జీ అమ్ముకుంటే, ఈనాడు మోడీ ప్రభుత్వం 15 ఏళ్ల తర్వాత 15 లక్షల కోట్ల రూపాయలకు అమ్ముకోవలసిన 5జీ నీ దేశంలోని బడా పెత్తందారులకు ఒక లక్ష 48 వేల కోట్ల రూపాయలకే అమ్ముకున్న మోడీ అమిత్ షా ప్రపంచంలోనే పెద్ద అవినీతి పరులు కాదా అని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖామాత్యులు వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం, దామెర, గ్రామాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశంలో మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకోవడమే కాక కొత్తగా రైతు చట్టాలను, విద్యుత్ చట్టాలను, తీసుకొచ్చి కార్పొరేట్ల కొమ్ముకాస్తున్నారని ఎద్దేవా చేశారు. వీటన్నిటిని బయట పెట్టి మోడీ బండారం బయటకు తీసుకొస్తున్న కేసీఆర్ పై మోడీ, అమిత్ షా,లు కక్ష సాధింపు చర్యలు చేస్తూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఒక పావుగ మలుచుకొని మునుగోడు ఉపఎన్నికకు బీజం నాటారన్నారు. అలాంటి బిజెపి పార్టీలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 22 వేల కోట్ల రూపాయలకు అమ్ముడుపోయి అలాంటి డబ్బుతో మునుగోడులో రాజగోపాల్ రెడ్డి ప్రజా ప్రతినిధులను కొంటూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారన్నారు. టిఆర్ఎస్ పార్టీకి ప్రజాబలం ఉందని వారు ఒక్కరిని కొంటే టిఆర్ఎస్ పార్టీలో నలుగురు చేరుతున్నారన్నారు. 8 సంవత్సరాలుగా కేసీఆర్ తెలంగాణలో తీసుకొస్తున్న పథకాలను చూసి పక్క రాష్ట్రాలు ఆశ్చర్య పోతున్నాయన్నారు. దేశ ప్రజలంతా కెసిఆర్ దేశ రాజకీయాలకు రావాలని చూస్తున్న తరుణంలో విజయదశమి నాడు టిఆర్ఎస్ తో దేశ రాజకీయాలకు కెసిఆర్ బీజం వేశారన్నారు. దేశ రాజకీయాల్లో కేసీఆర్ వస్తే బిజెపికి ప్రమాదం అని భావించి కెసిఆర్ పై అనేక కుట్రలు చేస్తున్నారని మోడీ, అమిత్ షా, పై మండిపడ్డారు. బిజెపి నాయకులు కెసిఆర్ పై ఎన్ని కుట్రలు చేసిన ఎలాంటి తప్పు చేయని కేసీఆర్ ఎప్పుడు భయపడలేదన్నారు. ఆ కుట్రలో భాగమే మునుగోడు ఉప ఎన్నిక అని 22 వేల కోట్లకు కోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బొగ్గు గనులు కాంట్రాక్టు తీసుకొని మంచిగానే ఉన్నారని. కానీ మునుగోడు ప్రజలే రాజగోపాల్ రెడ్డి నీ నమ్మి మోసపోయారన్నారు. తెలంగాణ రాకముందు రాష్ట్రంలో 25 లక్షల పెన్షన్ దారులు ఉండేవారని. అప్పటి ప్రభుత్వాలు 200 రూపాయలు ఇస్తే. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కేసీఆర్ రాగానే 48 లక్షల మందికి 2000 రూపాయలు ఇస్తుంది కేసీఆర్ ప్రభుత్వం ఒక్కటే అన్నారు. బిజెపిలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 18 బీజేపీ రాష్ట్ర పాలిత ప్రాంతాలలో పెన్షన్లు ఎంత ఇస్తున్నారో సమాధానం చెప్పాలని అన్నారు. 24 గంటల ఉచిత కరెంటు ఏ రాష్ట్రం ఇస్తుందో ఒక్కసారి ప్రజలు ఆలోచించాలన్నారు. 2018 ప్రచారం నిర్వహించిన రాజగోపాల్ రెడ్డి గెలిచిన తరువాత దేవలమ్మ నాగారం గ్రామానికి వచ్చారా అని ప్రశ్నించారు. ఇప్పటివరకు కోయలగూడెం నుండి పీపల్ పహాడ్ గ్రామం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టలేని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గ్రామాలకు వచ్చి ప్రచారం నిర్వహిస్తే ప్రజలే తిప్పికొట్టాలన్నారు. దేవలమ్మ నాగారంలో ఎలాంటి సమస్యలు ఉన్న దగ్గరుండి నేనే తీరుస్తానన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు కెసిఆర్ తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు ఆసరా అవుతున్నాయని ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. మునుగోడులో కారు గుర్తుపై ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. మునుగోడు లో బిజెపి ఎన్ని రాజకీయాలు చేసినా టిఆర్ఎస్ గెలుపుని ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ కొండ హారిక, గ్రామ శాఖ అధ్యక్షులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు పాక రఘు, సాయి శంకర్, యాదమ్మ, జహంగీర్, యువజన నాయకులు పాక రాములు నాయకులు బాలరాజు, జంగారెడ్డి, లింగస్వామి, గుడేటి నరసింహ, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని ఆర్థిక సహాయం అందించిన ఎర్ర,రామకృష్ణ టిఆర్ఎస్ నాయకులు వాసుదేవ్ పూర్ యువత

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 8 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం వాసుదేపూర్ గ్రామంలో మృతురాలి కుటుంబ సభ్యులకు వాసుదేవ్ పూర్ యువత చేయూత కడ్తాల్ మండల పరిధిలోని వాసుదేవ్ పూర్ గ్రామంలో పాత్లవత్ సక్రి అనారోగ్యం తో గత వారం రోజుల క్రితం తుది శ్వాస విడిచారు విషయం తెలుసుకున్న యువత మృతురాలి కుటుంబ సభ్యులను.పరామర్శించారు..అనంతరం యువ నాయకులు ఎర్ర రామకృష్ణ కుటుంబ సభ్యులకు పాత్లవత్ చాంది కి 2000 రూ,, ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో నాయకులు విఠల్ నాయక్,మహేష్ నాయక్,శ్రీను నాయక్, హరికిషన్ నాయక్,మోహన్ ,రాజు నాయక్,సుమన్ నాయక్ , నరేష్ , మంజునాథ్ నాయక్,సంతోష్ చవాన్,పవన్ నాయక్, మున్న ,పవన్,రాజు,రంగ్య నాయక్,రాజేష్,శ్రీధర్ లు పాల్గొన్నారు



## బూడిద బిక్షమయ్య గౌడ్ సమక్షంలో బిజెపిలో చేరిక

యాదాద్రి వార్త మిర్రర్ : బొమ్మలరామారం మండలం తిరుమలగిరి గ్రామం నుండి బిజెపి పార్టీలో భారీగా చేరికలు తెలంగాణ రాష్ట్ర నాయకులు ఆలేరు మాజీ శాసనసభ్యులు బిక్షమయ్యగౌడ్ సమక్షంలో తిరుమలగిరి గ్రామం నుండి టిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు ఈరోజు బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నాగినేనిపల్లి ఎంపిటిసి రాజేందర్ రెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, సీనియర్ నాయకులు మోటే వెంకటేష్, బోయిన్ పల్లి రమేష్ నాయక్, బూతు అధ్యక్షులు గాంధీ నాయక్ పాల్గొన్నారు.పార్టీలో చేరిన వారిలో వార్డు మెంబర్లు మేశ్య నాయక్,మాన్య నాయక్ లు మరియు బానోత్ శేఖర్ నాయక్, రవీందర్ నాయక్, జైలు నాయక్, రాకేష్ నాయక్, ఈశ్వర్ నాయక్, శివ నాయక్,మోహన్ నాయక్,సుమన్ నాయక్,యాదగిరి,రాజు నాయక్,మాన్య నాయక్,వెంకటేష్ నాయక్ తదితరులు పార్టీ లో చేరడం జరిగింది.



## 24 గంటల్లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

### మునుగోడు కాంగ్రెస్ క్యాడర్ డిమాండ్

యాదాద్రి వార్త మిర్రర్ : స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి మునుగోడు కాంగ్రెస్ కేడర్ షాక్... కోమటిరెడ్డి వైఖరిపై కేడర్ ఆగ్రహం. వెంకట్ రెడ్డి బిజెపి కి కోవర్టుగా పనిచేస్తున్నారని కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన ... 24 గంటల్లోగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని హై కమాండ్ కు అల్టిమేటం.... లేని పక్షంలో మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని కేడర్ హెచ్చరిక స్రవంతి కి టికెట్ ఇస్తే గెలిపిస్తానని వెంకట్ రెడ్డి హై కమాండ్ ను ఒప్పించాడు.... మాట నమ్మితే...ఆత్మగౌరవం అమ్ముకున్న వ్యక్తి కోమటిరెడ్డి... కాంగ్రెస్ కేడర్ అంతా ఏకం కావాలి పార్టీకి ద్రోహం చేసిన వారికి బుద్ధి చెప్పాలి. కోమటిరెడ్డి బ్రదర్స్ కు మునుగోడు లో గుణపాఠం చెప్పక పోతే...రేపటి నాడు తెలంగాణ ను కూడా అమ్మేసారు

## గొర్రెల కాపరులకు నగదు బదిలీ హర్షణీయం : కురుమ సంఘం అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ : గొర్రెల కాపరులకు సంబంధించి 75% సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా యాదాద్రి భువనగిరి నల్లగొండ జిల్లాలను పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని నగదు బదిలీకి చొరవ చూపినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు శ్రీనివాస్ మాట్లాడుతూ గొర్రెల కాపరులకు సైతం లక్ష నుంచి ఐదు లక్షల ఎక్స్గ్రేషియా పెంచాలని ప్రభుత్వానికి కోరారు

## బీఆర్ఎస్ దేశంలోనే బలమైన పార్టీగా మారుతుంది కే ఎన్ ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్



ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 8 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి దేశ రాజకీయాల్లో కొత్త పుంతను తెచ్చేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ప్రకటన చేశారని ఎమ్మెల్సీ కే.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణను ఏ విదంగా అభివృద్ధి చేశారో అదే విదంగా దేశాన్ని బాగుచేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ భారత రాష్ట్ర సమితి ని పెట్టారన్నారు. తెలంగాణ రాష్ట్రం లో మిషన్ భగీరథ ద్వారా ప్రతీ ఇంటికి తాగునీరు అందించారని. అనేక రాష్ట్రలకు ఈ పథకం ఆదర్శంగా మారిందన్నారు. వ్యవసాయ రంగంలో కూడా విప్లవాత్మకమైన మార్పులు తీసుకరావడంతో వాటిని ఇతర రాష్ట్రాల ప్రభుత్వలు కూడా అనుసరిస్తున్నాయన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ పార్టీ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచి సీఎం కేసీఆర్ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు

## అజ్మీర్లో బిఆర్ఎస్ మైనార్టీ మండల నాయకులు ఖలిల్ ప్రత్యేక పూజలు



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 8 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధి మొహమ్మద్ ప్రవక్త జన్మదినన్ని పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబి వేడుకల సందర్భంగా ఆమనగల్లు బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, ఫారుఖ్, అబ్బు హజ్రత్ ఖాజా గరీబ్ నవజ్ బాగ్రాలో ప్రత్యేక ప్రార్థనలు, చాదర్ ను సమర్పించి ఫాతేహాలు చేశారు.



## లక్ష రూపాయల ఎల్ వో సి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

రంగారెడ్డి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 8 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి ఎమ్మెల్సీ సహకారంతో మేడిగడ్డ తండా లచ్చిరాం కు 1 లక్ష రూపాయల ఎల్ ఓ సి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి కల్వకుర్తి.నియోజకవర్గం అమనగల్లు మండలంలోని మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ కి చెందిన వి. లచ్చిరాం %౦%శీ%మాల్యా కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆర్థిక పరిస్థితులతో మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేక పోయారు.ఈ విషయాన్ని మేడిగడ్డ తండాకు చెందిన ఎమ్మెల్సీ కే ఎన్ ఆర్ యూవసేన నాయకుడు విజయ్ రాథోడ్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ ముఖ్యమంత్రి సహాయనిది ఎల్.ఓ.సి నిది నుండి లచ్చిరాం కు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం 1.00.000 రూపాయల ఎల్.ఓ.సి లెటర్ మంజూరు చేయించి బాధితుడి తండ్రి మాల్యా కు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్నీ వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ఎంతో మందికీ ఉపయోగకారంగా ఉందన్నారు.అనంతరం లబ్దిదారు కుటుంబ సభ్యులు సీఎం కేసీఆర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు



## బహుజన ముక్తి మోర్చా ర్యాలీ విజయవంతం

మిర్యాలగూడ వార్త మిర్రర్ : అణగారిన,దళిత వర్గాలపై అగ్రకులాల దాడులు నిరసిస్తూ బహుజన ముక్తి మోర్చా ఆధ్వర్యంలో చలో నాగపూర్ పేరిట చేపట్టిన ర్యాలీ మహాధర్నా కార్యక్రమం విజయవంతమైందని బహుజన ముక్తి మోర్చా రాష్ట్ర సహాయ కార్యదర్శి వజ్రగిరి అంజయ్య అన్నారు. శనివారం మిర్యాలగూడలో విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఆర్ఎస్ఎస్ దాడులు రోజురోజుకు పెరిగి పోతున్నాయని కట్టడి చేయాల్సిన పాలకపక్షం ఆర్ఎస్ఎస్ కు దాసోహం అంటోందన్నారు. రానున్నరోజుల్లో మరిన్ని దాడులు పెరిగే ప్రమాదం ఉన్నదని చైతన్యవంతులైన ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. నాగపూర్ ర్యాలీకి లక్షలాదిమంది తరలివచ్చారని, కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగట్టారని అన్నారు. ర్యాలీ విజయవంతం సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బి ఎం పీ పట్టణ కన్వీనర్ మోసిన్ అలీ,యాదవ సంఘం డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చిమట ఎర్రయ్య,మురళి , కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## మొగుళ్ళపల్లి జడ్పీఎస్ఎస్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### చదువు నేర్పిన గురువులకు ఘనంగా సన్మానం

మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదివిన 1996-1997 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు శనివారం ఆ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం చేసుకున్నారు. ఈ సందర్భంగా చదువు నేర్పి.. వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను శాలువాలు కప్పి మెమొంటోలతో ఘనంగా సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా గతంలో జరిగిన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ..పాత తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. కాగా వారి గురువులైన అయిత రాజయ్య, రాజిరెడ్డి, ఓదేలు, మోహన్ రావు, అజిత్ పాషా, సాంబయ్య, హరినారాయణ, నాగరాజు, శేఖరయ్య, సమ్మిరెడ్డిలను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి పూర్ణచందర్ రావు, రమేష్, శ్రీధర్, శివాజీ, నరసింహ రాములు, రవి, కుమారస్వామి, సతీష్, విజయ్ చంద్ర, సాదయ్య, లక్ష్మీకాంత్, సుజాత, నాగలక్ష్మి, నిర్మల, వకుల, జ్యోతి, జ్యోతిర్లత, కవిత, పుష్పనీలా, అంకుష్, కిషన్ రావు, రాములు, మహేందర్, శ్రీనివాస్, సురేందర్ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మతోన్మాద బిజెపిని ఎట్టి పరిస్థితుల్లో మునుగోడులో గెలవనీయం

**తమ్మినేని వీరభద్రం**

**కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపు**




చౌటుప్పల్, వార్త మిర్రర్: కమ్యూనిస్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి లేదని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని పద్మశ్రీ ఫంక్షన్ హాల్ లో సీపీఎం పార్టీ మునుగోడు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,కేంద్ర కమిటీ సభ్యుడు చేరుపల్లి సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకోసం కష్టపడి పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మతోన్మాద బీజేపీని ఎట్టి పరిస్థితులలో మునుగొడులో గెలవనీయమని తెలియజేశారు. కమ్యూనిస్టులపైన అవాకులు చెవాకులు పేలిన రాజగోపాల్ రెడ్డి చరిత్ర అమ్ముడు పోయే చరిత్ర అని,కమ్యూనిస్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. ఈ నెల 11వ తేది నాడు చండూరు మండల కేంద్రంలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకోసం అవలంభించాల్సిన వ్యూహాలను బహిరంగ సభలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నట్టు వెల్లడించారు. దేశ రాజకీయాలలో కేసీఆర్ ప్రభావం చాలా ఉంటుందని,బీ ఆర్ ఎస్ రాకను స్వాగతిస్తున్నామని తెలిపారు. బీజేపీ వ్యతిరేక శక్తులు ఒక కూటమిగా మారి బీజేపీని ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, కార్యవర్గ సభ్యులు కొండమడుగు నరసింహ, కల్లూరి మల్లేశం, నారి ఐలయ్య, బట్టుపల్లి అనురాధ, దోనూరి నర్సిరెడ్డి, జిల్లా నాయకులు ఎండి పాషా, బూరుగు కృష్ణారెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు, చౌటుప్పల్ మండల, మున్సిపల్, పార్టీ కార్యదర్శులు గంగాదేవి సైదులు, బండారు నరసింహ, చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్ గౌడ్, దండా హిమబిందు అరుణ్ కుమార్,వివిధ మండలాల కార్యదర్శులు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఖాతాలో ఫ్రీజింగ్ ఎత్తివేయాలి: జిఎంపిఎస్ డిమాండ్



చౌటుప్పల్, వార్త మిర్రర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నగదు బదిలీ ద్వారా గొర్రెల పంపిణీ చేయడానికి విధివిధానాలు రూపొందించి లబ్ధిదారుల ఖాతాలో ఫ్రీజింగును ఎత్తివేయాలని జిఎంపిఎస్ భువనగిరి జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు చౌటుప్పల్ లో జరిగిన గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మునుగోడు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం గొర్రెల పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అవినీతిని నివారించడానికి నగదు బదిలీని ప్రకటించడాన్ని హర్షిస్తున్నాం. అదే సందర్భంగా కేవలం మునుగోడు నియోజకవర్గంలోని లబ్ధిదారులకు మాత్రమే వారి ఖాతాలో డబ్బులు జమ చేసి వెంటనే ఖాతాలను ఫ్రీజ్ చేయడం వలన వారు తమ సొంత డబ్బులను కూడా తీసుకునే అవకాశం లేకుండా చేశారని అన్నారు . డీడీలు కట్టినటువంటి కొంతమంది లబ్ధిదారుల ఖాతాలో ఇంకా డబ్బులు జమ కాలేదని అన్నారు .దీంతో లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారని అన్నారు. వెంటనే ఫ్రీజింగ్ ను ఎత్తివేసి విధివిధానాలు రూపొందించి ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్నటువంటి లబ్ధిదారులందరి ఖాతాలో నగదు బదిలీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిఎంపిఎస్ రాష్ట్ర నాయకులు బండారు నరసింహ, బోనగిరి జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం, నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు సాగర్ల మల్లేష్ ,ఎల్లాముల వెంకటేశం, బత్తుల వెంకటేశం వల్లూరి లింగస్వామి ,వల్లూరి వెంకటేశం, భీమగోని బాలరాజు యాదవ్ ,బద్దుల శంకర్, కడగంచి రాజు, కాసం జంగయ్య, కాసం వెంకటేశం ,చివర్ల వీరమల్లు ,గుండబోయిన ఐలయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో రోడ్డు మరమ్మతులు చేసిన బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ మున్సిపాలిటీ పదవ వార్డు లోని రవీంద్ర నగర్ కాలనీ రోడ్డంతా గుంతల మయం అయ్యి అస్తవ్యస్తంగా తయారవడంతో తన సొంత నిధులతో దసరా పండుగ వరకు మరమ్మతులు చేస్తానని హామీ ఇచ్చిన 10వ వార్డు కౌన్సిలర్ బత్తుల లక్ష్మారెడ్డి ఐదు లక్షలు వెచ్చించి రెండు కిలోమీటర్ల వరకు గుంతల మయం అయిన రోడ్డును దగ్గరుండి మరమ్మతులు చేయించారు. బైపాస్ రోడ్డు నుండి రైల్వే స్టేషన్ ,చింతపల్లి , మరియు చుట్టూ గ్రామ ప్రజలు వాహనాలపై పట్టణానికి వస్తూ వెళ్తూ ఉంటారు. ఈ రోడ్డుపై నిత్యం రద్దీగా ఉండటమే కాకుండా రైల్వే స్టేషన్ కి వెళ్ళటానికి పట్టణ ప్రజలకు దగ్గరగా ఉండటం తో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు రోడ్డు పై భారీ గుంతలు ఏర్పడి కాలనీవాసులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని మున్సిపల్ పాలకమండలి కి చెప్పిన రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడం తో అదీకాక ప్రతిపక్ష కౌన్సిలర్లు ఉన్న వార్డులలో అభివృద్ధి పనులు కొత్త గా రోడ్లను వేయడం లేదని విమర్శలు ఉన్నాయి. కౌన్సిలర్ తన తన సొంత నిధులతో రోడ్డును బాగు చేయించడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని నందిపాడు వార్డులో ఉన్న రోడ్డు గుంతల మయం అవగా బత్తుల లక్ష్మారెడ్డి స్ఫూర్తితో శనివారం నందిపాడు కాంగ్రెస్ నాయకులు పగడాల నాగిరెడ్డి తన సొంత డబ్బుతో దెబ్బతిన్న రోడ్డు గుంతలను పార్టీతో మరమ్మతులు చేయించారు.

## రాజగోపాల్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



మిర్యాలగూడ వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కరరావు చౌటుప్పల్ పట్టణములోని చౌరస్తా వద్ద రాజగోపాల్ రెడ్డి దిష్టిబొమ్మలు దహనం చేశారు. శాసనసభ్యులు ఆదేశాల మేరకు శనివారం మిర్యాలగూడ పట్టణంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ముందు రాజగోపాల్ దిష్టిబొమ్మను మున్సిపల్ చైర్మన్ తిరు నగర్ భార్గవ్, మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన స్వలాభం కోసం 18 వేల కోట్ల కాంట్రాక్టు దక్కించుకున్న అందుకే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరి ఈ ఉప ఎన్నిక కు కారణమైన రాజగోపాల్ రెడ్డి ఈ ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, టిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి షోయబ్, రైతుబంధు అధ్యక్షులు ఏడుకొండలు, స్థానిక కౌన్సిలర్లు, సర్పంచులు తెరాస నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్ఠ యాజమాన్యం మొండి వైఖరి వీడి కార్మికులకు వేతన ఒప్పందం చేయాలి

**17 రోజుల సమ్మెలో సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు**



చౌటుప్పల్, వార్త మిర్రర్ : ప్రతిష్ఠ యాజమాన్యం మొండి వైఖరి వీడి కార్మికులకు వేతన ఒప్పందం చేసే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు గారు డిమాండ్ చేశారు. ప్రతిష్ఠ యాజమాన్యం కార్మికుల కనీస సమస్యలు పరిష్కారించాలని, నూతన వేతన ఒప్పందం చేయాలని కోరుతూ చేపట్టిన సమ్మె 17వ రోజుకు చేరుకున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చెరుపల్లి సీతారాములు. మాట్లాడుతూ గత 11 నెలలుగా కార్మికులకు వేతన ఒప్పందం చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్న ప్రతిష్ఠ యాజమాన్యం. కార్మిక సంఘం నాయకులతో చర్చలు జరిపి వేతన ఒప్పందం చేయాలని లేని యెడల సిపిఎం పార్టీ గా అన్ని రాజకీయ పక్షాలను కలుపుకుని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. 17 రోజుల సమ్మె వల్ల 68 కోట్ల మేరకు నష్టం వచ్చిందని లే-ఆఫ్ ప్రకటించిన యాజమాన్యం నెలకు 5 లక్షల రూపాయలు, సంవత్సరానికి కార్మికుల సంక్షేమం కోసం కేవలం 60 లక్షల రూపాయలు భరించలేదా అని ప్రశ్నించారు. వేతనాలు పెంచడానికి ఎందుకు వెనకడుగు వేస్తుందని ప్రశ్నించారు.సంవత్సరానికి 2000 రెండు వేల కోట్ల సంపాదిస్తున్నామని చెప్తున్న యాజమాన్యం ప్రకటించిన లే-ఆఫ్ ని తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సభ్య సమాజం కూడా ప్రతిష్ఠ యాజమాన్యం వైఖరిని ఖండిస్తున్నారని కార్మికుల సమ్మె పోరాటానికి రోజు రోజు కు మద్దత్తు పెరుగుతుందని తెలియజేశారు. ఈ సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహ మద్దత్తు తెలియజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కొమటిరెడ్డి చంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరి మల్లేశం, ప్రతిష్ఠ స్టాఫ్ & వర్కర్స్ యూనియన్(సిఐటియు) అధ్యక్ష, కార్యదర్శులు యండి పాషా, యూనియన్ నాయకులు బిక్షపతి, ఊషయ్య, నర్సింహ, శివశంకర్,సత్యం,పల్పం వెంకటేశం, సత్యనారాయణ, బుచ్చమ్మ, లలిత, పార్వతమ్మ, రవిందర్ రెడ్డి, సతీష్, కంచర్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## బస్‌స్టేషన్‌లో తప్పిపోయిన బాలుని వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన ఆర్టీసీ అధికారులు

దేవరకొండ అక్టోబర్ 8 వార్త మిర్రర్ : దేవరకొండ ఆర్టీసీ బస్ స్టేషన్ లో మిస్సింగ్ అయిన మూడేళ్ల బాలుడిని ఆర్టీసీ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించిన ఘటన శనివారం జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. పెద్దవూర మండలం గర్నెకుంట గ్రామానికి చెందిన గిరిప్రసాద్ కుటుంబ సభ్యులు ఏడుగురు హైదరాబాద్ వెళ్లేందుకు కొండమల్లేపల్లి బస్ స్టేషన్ లో సీట్లు దొరకవని దేవరకొండకు వచ్చి హైదరాబాద్ కు బస్సు ఎక్కారు. దసరా సెలవుల అనంతరం ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉండడంతో హడావుడిలో బస్సు ఎక్కారు. కానీ, మూడేళ్ల దినేష్ అనే బాబును మర్చిపోయారు. ఎవరో ఒకరి దగ్గర ఉండి ఉంటాడని అనుకున్నారు. ఇబ్రహీంపట్నం వెళ్లిన తర్వాత బాబు కనిపించకపోవడంతో కంగారు పడి దేవరకొండ డిపోకు సమాచారం ఇవ్వడంతో ఆర్టీసీ ఉద్యోగులు బాబును 3గంటలపాటు బుజ్జగించి అక్కున చేర్చుకున్నారు. బాబు కుటుంబ సభ్యులు వచ్చిన తర్వాత అధికారులు వారికి అప్పగించారు. ఈసందర్భంగా ఆర్టీసీ అధికారులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్ మహిపాల్ నాయక్, నారాయణ రెడ్డి,రమేష్ ఉద్యోగులు పాల్గొన్నారు.





## మంత్రి కేటీఆర్ గారిని కలిసి రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి

రంగారెడ్డి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 8 : హైదరాబాద్ ప్రగతి భవన్ లో రాష్ట్ర ఐటీ & పురపాలక శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారకరామారావు మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నేత గోలి శ్రీనివాస్ రెడ్డి

## వైయస్సార్ టిపి అధ్యక్షురాలు షర్మిలకు పుష్పగుచ్ఛంతో ధన్యవాదాలు తెలిపిన కడ్తాల్ మండల అధ్యక్షుడు శేఖర్ నేత



అక్టోబర్ 8 వార్త మిర్రర్ కడ్తాల్ : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వైయస్సార్ టిపి కర్తాల్ మండలం అధ్యక్షుడిగ నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించి నందుకు హైదరాబాదులోని తమ నివాసంలో వైయస్సార్ టిపి అధ్యక్షురాలు వైయస్ షర్మిల కు పుష్పగుచ్చంతో ధన్యవాదాలు తెలిపిన వైఎస్ఆర్‌టిపి కడ్తాల్ మండలం అధ్యక్షుడు శేఖర్ నేత ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కల్వకుర్తి ఇంచార్జ్ చీమర్ల అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## సమీక్ష సమావేశంలో పాల్గొన్న బహుజన పార్టీ నాయకులు

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 8 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గం లో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశం లో కాన్షీరాం వర్ధంతి వేడుకల గురించి, మరియు రెండవ విడత బహుజన రాజ్యాధికార యాత్ర గురించి చర్చించడం జరిగింది. కమిటీ ల నిర్మాణం పూర్తి స్థాయిలో బలోపేతం చేయాలని ఆదేశాలను జారీ చేయడం జరిగింది మునుగోడు లో బహుజన బిసి ముద్దు బిడ్డ శ్రీకాంత్ చారి గెలుపు ఖాయం అని పేర్కొన్నారు బిసిల కోసమే బహుజన్ సమాజ్ పార్టీ అని పేర్కొన్నారు. కల్వకుర్తి అసెంబ్లీ ఇంచార్జ్ కొమ్ము శ్రీనివాస్ యాదవ్ మరియు కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఎట్టి ఆంజనేయులు కల్వకుర్తి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి నేరటి మల్లేష్ , సోషల్ మీడియా ఇంచార్జ్ రాము,మండల ఇంచార్జ్ లు, భి.చందు,డి.మల్లేష్, శ్రీశైలం ,మల్లేష్ , శ్రీను, కుర్మిద్ద శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఐక్యత ఫౌండేషన్

అమంగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 8 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మండలం, సంకటోనిపల్లి గ్రామానికి చెందిన దావా యాదయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ మెంబెర్ నల్లబోలు సురేష్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.. కార్యక్రమంలో కొండల్, జగన్, మల్లేష్, రాహుల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు



## మునుగోడు ఉప ఎన్నిక బీఎస్పీ అభ్యర్థిగా ఆందోజు శంకరాచారి

వార్తా మిర్రర్ అక్టోబర్ 8 : మునుగోడు బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆందోజు శంకరాచారిని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతు ఏ ఇతర పార్టీలు ఒక సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను ప్రకటించలేదని డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు

## మల్లికార్జున్ ఖర్గేని కలిసినా దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ అక్టోబర్ 08 వార్త మిర్రర్ : ఏఐసీసీ అధ్యక్షులుగా పోటీచేస్తున్న సందర్భంగా ఓటును అభ్యర్థించటానికి శనివారం నాడు హైదరాబాద్ గాంధీ భవన్ కు విచ్చేసిన కాబోయే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నేత మల్లికార్జున్ ఖర్గే ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్, ఆయనతోపాటు పాల్గొన్న యూవజన కాంగ్రెస్ రాష్ట్ర నేత కొర్ర రాంసింగ్ నాయక్ ఉన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రాజరాజేశ్వరి దేవి శోభయాత్ర



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 8 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి ఆమనగల్లు భక్తమార్కండేయ దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి శరన్నవరాత్రుల ఉత్సవ ముగింపు శోభయాత్ర శనివారం సాయంత్రం కొలహాలంగా కొనసాగింది.భారీ సంఖ్యలో మహిళలు,పెద్దలు పాల్గొని శోభయాత్ర నిర్వహించారు. అంతకముందు దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం లడ్డువేలం, అమ్మవారి చీరల వేలంపాట నిర్వహించారు. సుమారు రూ.85వేలతో లడ్డును, చీరలను దక్కించుకున్నారు.మహిళలు జాతీయ రహదారిపై కోలాటలతో, చిన్నారుల నృత్యాలతో జాతీయ రహదారి కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎంగళి బాలకిష్టయ్య, ఉపాధ్యక్షులు అప్పం శ్రీను, దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి అవ్వారి శివలింగం కోశాధికారి గాజుల సత్యరములు,యువజన సంఘం అధ్యక్షులు మామిడిశెట్టి రవి,ఉపాధ్యక్షులు గంజి సత్యం, కోశాధికారి చెర్కు రవి, ప్రధాన కార్యదర్శి ఉన్న వెంకటేష్,సంఘము సభ్యులు రచ్చ వెంకటేష్,ఎంగళి రఘు, మస్నా గిరి,మస్నా పెద్దయ్య,గాజుల శ్రీను, బావండ్ల శంకర్, గుజ్జరి శ్రీను,మహిళాల సంఘము అధ్యక్షురాలు అప్పం అలివేలు, బావండ్ల సరిత, మ్యాకం కవిత, చెర్కు పరమేశ్వరి, బోడ కీర్తి, పున్న ఇందిరా, గంజి రాధా తదితరులు పాల్గొన్నారు



## జాతీయస్థాయి చిత్రలేఖన పోటీల్లో బహుమతులు సాధించిన మిర్యాలగూడ విద్యార్థులు

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మారుతి ఆర్ట్స్ అకాడమీ గుజరాత్ వారు నిర్వహించిన జాతీయస్థాయి బాలబాలికల చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను మున్సిపల్ ఫ్లోర్లీడర్, సామాజికవేత్త బత్తుల లక్ష్మారెడ్డి అభినందించారు. శనివారము మిర్యాలగూడ పట్టణంలోని తన కార్యాలయంలో విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలలో పాల్గొని మిర్యాలగూడ ప్రాంత పేరు నిలబెట్టినందుకు అభినందనలు తెలిపారు. చిత్రలేఖనం ద్వారా విద్యార్థులలో సృజన శక్తి పెంపొందుతుందని అన్నారు. ఈ విద్యార్థులకు ఆర్ట్ నేర్పిన విజయ్ డ్రాయింగ్ మాస్టర్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రవి నాయక్, పందిరి అనిత, విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## ఆరోగ్యంకు వ్యాయామం అవసరం
## దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



చింతపల్లి అక్టోబర్ 08 వార్త మిర్రర్ :: ఓపెన్ జిమ్ ను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసన సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం చింతపల్లి మండల నెల్వలపల్లి గ్రామంలో యన్ఆర్ఐ ఆచంట కుటుంబరావు తల్లి ఆచంట రత్నకుమారి జ్ఞాపకం నెల్వలపల్లి క్రీడా మైదానంలో రూ.2 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆరోగ్యానికి వ్యాయామం కోసం ప్రతి ఒక్కరు ఓపెన్ జిమ్ ను ఉపయోగించుకోవాలని అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, టివియన్ రెడ్డి,వెలుగురి వలపు రెడ్డి,రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు,మారుపాకుల సురేష్ గౌడ్,స్థానిక సర్పంచ్ గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఎన్ఆర్ఐ కుటుంబ రావు,ప్రణవ గ్రూప్ ఛైర్మన్ బూర్గు రవి కుమార్,ఎంపీటీసీ బూర్గు ధనమ్మ పెద్ద మల్లయ్య,ఉప సర్పంచ్ పోలగోని శారద వినోద్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రచార కార్యదర్శి రవి,యస్టి సెల్ అధ్యక్షులు కొండల్ నాయక్,టిఆర్ఎస్ నాయకులు ఉజ్జిని కిషన్ రావు,టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్, కుంభం శ్రీశైలం గౌడ్,మైనారిటీ నాయకులు Md. ఖాలెద్,టిఆర్ఎస్ నాయకులు సోనగంటి గోవర్ధనాచారి,కాయితి బచ్చిరెడ్డి,గంటెల ఆంజనేయులు,తెరాస నాయకులు కార్యకర్తలు మండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా టిఆర్ఎస్

## రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కు పంపిణి చేసిన ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



దేవరకొండ అక్టోబర్ 8 వార్తా మిర్రర్ : పార్టీ కోసం పని చేసే వారికీ టిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండలంలోని కొండబీమనపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఎర్ర రామస్వామి ఇటీవల మృతి చెందాడు.రామస్వామి టిఆర్ఎస్ ప్రమాద బీమాలో సభ్యత్వం పొందడంతో బీమా పథకం కింద మంజూరైన రూ.2లక్షల చెక్కును ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మృతుడి భార్య వెంకటమ్మ కు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మాట్లాడుతూ....గ్రామా స్థాయి నుంచి పార్టీ ని పటిష్టపర్చడంలో కార్యకర్తల పాత్ర క్రియాశీలకమైందన్నారు.టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా పార్టీ కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని కోరారు. కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన ప్రమాద బీమా పథకం లో సభ్యత్వం తీసుకోవాలని ఆయన అన్నారు.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పని చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు మునికుంట్ల వెంకట్ రెడ్డి,టిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,కడరీ తిరపతయ్య,బోడ్డుపల్లి కృష్ణ,వాడిత్య బాలు,ఇలియస్ పటేల్,ఎర్ర యాదగిరి, ఎర్ర విజయ్ కుమార్,సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలి

**బిజెపి చిల్లర చేష్టలను మునుగోడు ప్రజలు తిప్పికొట్టాలి**

**పగటి కలలు కంటున్న బిజెపి నాయకులకు మునుగోడులో పట్టపగలే చుక్కలు కనిపిస్తయ్**

**దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



దేవరకొండ(నాంపల్లి) అక్టోబర్ 8వార్తమిర్రర్ : మునుగోడులో ప్రభాకర్ రెడ్డి గెలుపుతో దేశ రాజకీయాల్లో పెనుమార్పు అని టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.శనివారం నాంపల్లి మండలం ఎస్. లింగోటంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలి అని ఆయన కోరారు.టిఆర్ఎస్ పార్టీతోనే మన ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుంది అని ఆయన తెలిపారు.యావత్ భారత ప్రజానీకమే కేసీఆర్ నాయకత్వాన్ని కోరుతోంది అని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలతో బిజెపి నాయకులు చెలగాటమాడుతున్నారు.కులమత రాజకీయాలకు తెలంగాణలో తావులేదు అని ఆయన అన్నారు.టిఆర్ఎస్ పార్టీతోనే మన ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుంది అని ఆయన తెలిపారు.బిజెపి చిల్లర చేష్టలను మునుగోడు ప్రజలు తిప్పికొట్టాలి అని ఆయన అన్నారు.పగటి కలలు కంటున్న బిజెపి నాయకులకు మునుగోడులో పట్టపగలే చుక్కలు కనిపిస్తయ్ అని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో రైతు బంధు అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,కంకణాల వెంకట్ రెడ్డి,మారుపాకుల సురేష్ గౌడ్, దొంతం చంద్రశేఖర్ రెడ్డి, వెలుగురి వల్లపు రెడ్డి,రమావత్ దాస్రు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ కార్మికులకు పెంచిన జీతాలు ఇవ్వాలి: పల్లా దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి

దేవరకొండ అక్టోబర్ 08 వార్త మిర్రర్ : ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డు లకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కొత్త జీతాలను వెంటనే అమలు చేయాలని ఏఐటియుసి మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం దేవరకొండ జరిగిన మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేతనాల పెంచాలని ఎన్నో పోరాటాలు చేసి తాత్కాలికంగా జీవో 60 సాధించడం జరిగిందని పేర్కొన్నారు. పెరిగిన వేతనాల జీవో నెంబర్ 60 ప్రకారం వెంటనే అమలు చేయాలని ఆయన అధికారులు కోరారు. కొత్త టెండర్ల ప్రకారం వెంటనే అగ్రిమెంట్ చేసుకుని జివో ప్రకార వేతనాలు ఇచ్చే విధంగా కాంట్రాక్టర్ను ఆదేశించాలని దేవేందర్ రెడ్డి అధికారులను కోరారు. పెరుగుతున్న ధరలతో పోల్చుకుంటే కార్మికులకు వచ్చే వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని ఆ తక్కువ జీతాలతో కార్మికుల కుటుంబాలు గడవడం ఇబ్బందికరంగా ఉందని అన్నారు. కరోనాలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన హాస్పిటల్ కార్మికులకు ప్రభుత్వం ఎలాంటి వసతులు కల్పించడం లేదని ఆరోపించారు. కార్మికులకు కూడా ప్రభుత్వ 50 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నియోజవర్గ కార్యదర్శి నూనె రామస్వామి మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు రామేశ్వరమ్మ బద్రమ్మ,తారమ్మ, ప్రణయ్,అరుణ,శాంతీ, పద్మ,జయమ్మ,లింగమ్మ, రాణి,సునీత,సుజాత, తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038

# మునుగోడు ప్రచారంలో గ్రంథాలయ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి



హస్తినాపురం వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండలం నామునాయక్ తండా లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మద్దతుగా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూమునుగోడు శాసనసభ ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ విజయం ఖాయం అని ధీమా వ్యక్తంచేశారు. శనివారం ముఖ్యమంత్రి గారి అదేశాల మేరకు మునుగోడు నియోజకవర్గం మర్రి గూడ మండలం లోని గ్రామాలలో కందుకూరు మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అందుగుల సత్యనారాయణ కలసి పర్యటించారు ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్‌తోనే మునుగోడు అభివృద్ధి సాధ్యమని మునుగోడు ప్రజలు విశ్వసిస్తున్నారు అని మునుగోడు లో గులాబీ జెండా ఎగురడం ఖాయమని పాండురంగా రెడ్డి అన్నారు. అన్ని వనరులు ఉన్నప్పటికీ గత సమైక్య పాలకులు మునుగోడును ఉమ్మడి నల్గొండ జిల్లాను కరువు ప్రాంతంగా అభివృద్ధి చేయకుండా వివక్ష చూపించారని, ఫ్లోరైడ్ సమస్యకు పరిష్కారించకుండా ప్రజల జీవితాలతో చెలగాటమాడరని అన్నారు. ఫ్లోరైడ్ బాధితులు నాటి ప్రధాన మంత్రులు ముందు మొర పెట్టుకున్

## కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని కలిసిన జాతీయ చేనేత ఐక్యవేదిక

హస్తినాపురం.... వార్త మిర్రర్ : హస్తినాపురం.ఈ రోజు మునుగోడు నియోజకవర్గం లో మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని కలిసిన జాతీయ చేనేత ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ మునుగోడు నియోజకవర్గం లో కలిసి చేనేత కార్మికుల సమస్యల పైన చర్చించి పళ్ళు డిమాండ్లతో కూడినటువంటి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జాతీయ చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షులు పున్నా రాములు రాపోలు పరమేష్ ఆర్గనైజేషన్ సెక్రటరీ బిక్షం సహాయ కార్యదర్శి యంగలి రాజు నల్గొండ జిల్లా జాతీయ చేనేతకి వేదిక ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి పరమేష్ తదితరులు పాల్గొన్నారు





## బిజెపిలోకి పలువురు కాంగ్రెస్ సర్పంచులు

మునుగోడు.వార్త మిర్రర్ : మునుగోడు మండలం లో బిజెపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఇప్పర్తి మాజీ సర్పంచ్ బూడిద లింగయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీకి చెందిన చీకటిమామిడి కొంపెల్లి గ్రామాల సర్పంచులు తాటికొండ సంతోష సైదులు జాల వెంకటేశ్వర్లు మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి అన్వర్ లు శనివారం రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం నాయకులు సునీల్ సులేమాన్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది యువకులు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## టిఆర్ఎస్ లోకి భారీగా చేరికలు

మునుగోడు.వార్త మిర్రర్ : మునుగోడు లో టిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి లు అన్నారు. శనివారం మండల పరిధిలోని కోతు లా రం, సింగారం గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు మహిళలు పార్టీలో పెద్ద ఎత్తు న చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరంమండల అధ్యక్షుడు చెరుకు కృష్ణయ్య యువజన విభాగం నాయకులు బంగారు రవి సింగారం సర్పంచ్ గుర్రాల పరమేశం గ్రామ శాఖ అధ్యక్షుడు జిల్లా సుఖేందర్ వార్డు సభ్యుడు గుర్రాల సురేష్ బంగారు వెంకటేష్ కొండూరు నరసింహ గుజ్జ నరసింహ కందుల యాదగిరి నరేష్ నకిరేకంటి ముస్లి కోడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆహ్వానం

హస్తినాపురం వార్త మిర్రర్ :హస్తినాపురం. బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేష్ మాట్లాడుతూ ఆదివారం రోజు 10 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాలలింగంపల్లి ఈ కార్యక్రమానికి అన్ని జిల్లాల ముఖ్య నాయకులు కోర్ కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సమన్వయకర్తను సలహాదారులు ముద్దొందారులు హాజరై సూచనలు సలహాలు ఇవ్వాలని ఒక ప్రకటనలో కోరారు



## దసరా శుభాకాంక్షలు తెలిపిన పలువురు టిఆర్ఎస్ నాయకులు

హస్తినాపురం వార్త మిర్రర్ హస్తినాపురం మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని పలువురు ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి ని కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.



## మునుగోడులో బీసీ సామాజిక వర్గానికి మద్దతు ఇవ్వండి..ఆందోజి శంకరాచారి

హస్తినాపురం వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఒకే సామాజిక వర్గానికి టికెట్లు కట్టబెడితే బీసీ ఎస్సీ ఎస్టీలకు న్యాయం ఎట్లా జరుగుతుంది ఓటర్ మహాశయా ఆలోచించండి అమ్ముడుపోయి బానిసగా ఉంటారా ప్రజాస్వామ్యాన్ని కాపాడతావా ఆలోచించి ఓటు వేయండని మునుగోడు నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి ఆందోజి శంకరాచారి అన్నారు

# ముఖ్యమంత్రి కేసీఆర్ క్షుద్ర పూజలు చేస్తున్నారు: బండి సంజయ్



హస్తినాపురం వార్త మిర్రర్ : బీజేపీ తెలంగాణ అధ్యక్షులు బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపించారు. తాంత్రికుడి సలహా మేరకే టీఆర్ఎస్ పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చారని ఆరోపించారు. తాంత్రికుడి సూచనతోనే సచివాలయానికి వెళ్లడం లేదని.. ఫాంహౌజ్‌లో నిత్యం నల్ల పిల్లితో క్షుద్ర పూజలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ విషయం తనకు ఓ స్వామిజీ చెప్పారని వివరించారు. కేసీఆర్ చేస్తున్న పనులు, గత చరిత్రను విశ్లేషించిన తరువాతే.. వాస్తవాలన్నీ రాష్ట్ర ప్రజలందరికీ తెలియాలనే ఉద్దేశంతో ఈ విషయం చెబుతున్నా అని స్పష్టం చేశారు. స్వామిజీలు, వేద పండితులు, సమాజ హితం కోరే వాళ్లంతా కేసీఆర్ క్షుద్ర పూజల నుంచి తెలంగాణను కాపాడాలని కోరారు.శనివారం ఉదయమే ఓ స్వామిజీ తనను కలిసిందని బండి సంజయ్ వివరించారు. సర్వేజనా సుఖినోభవ అనే ధర్మాన్ని నమ్ముకుని.. మంచి జరగాలని పూజలు చేసే వ్యక్తి అని చెప్పారు. మొన్న ఆయన దగ్గరకు ఓ తాంత్రికుడు వచ్చి అసలు విషయం చెప్పిండట అని బండి వివరించారు. కేసీఆర్ స్వలాభం కోసం ఎంతకైనా దిగజారుతాడని చెప్పారని వెల్లడించారు. ఏమైంది స్వామీజీ అని తాను అడిగానని.. అప్పుడు టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా ఎందుకు మార్చిండో తెలుసా? ఓ తాంత్రికుడి సూచనల మేరకే కేసీఆర్ టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చిండని చెప్పినట్టు బండి వెల్లడించారు. దానికి ముహూర్తం పెట్టింది కూడా ఆ తాంత్రికుడే అని చెప్పారు.కేసీఆర్‌కు ప్రజల మీద, దేవుడి మీద నమ్మకం లేదని.. తాంత్రికుడిని నమ్ముకుని దయ్యాల పూజలు, క్షుద్ర పూజలు చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. కేసీఆర్‌ను మొదటి నుంచి గమనిస్తే అసలు విషయం అర్థం అవుతుందని అన్నారు. సీఎం అయిన కొన్నాళ్ల తరువాత ఇబ్బందులొస్తే.. తాంత్రికుడి సూచన మేరకే సచివాలయానికే రాలేదని సంజయ్ వ్యాఖ్యానించారు. అయినా జీహెచ్ఎంసీ, దుబ్బాక, హుజూరాబాద్ ఎన్నికల్లో ఓడిపోయిండన్నారు. మళ్లీ తాంత్రికుడి వద్దకు పోతే.. సచివాలయ వైబ్రేషన్స్ ఇంకా నీ మీద పడుతున్నాయని చెప్పిండట అని వ్యాఖ్యానించారు. ఆయన సూచన మేరకే సచివాలయాన్ని కూల్చేసి.. ప్రజల సొమ్ముతో కొత్త సచివాలయాన్ని కడుతున్నారని ఆరోపించారు.ఆ తరువాత ఫాంహౌజ్‌లో సకుటుంబ సమేతంగా తాంత్రిక పూజలు చేశారని బండి సంజయ్ ఆరోపించారు. ఆ పూజల అనంతరం వాటిని కాళేశ్వరం పోయి ఆ నీళ్లలో కలిపారని చెప్పారు. పైకి మాత్రం కాళేశ్వరం ప్రాజెక్టును పరిశీలించేందుకు వెళుతున్నానని చెప్పారని అన్నారు. ప్రతి 3 నెలలకోసారి నల్ల పిల్లితో పూజలు చేస్తున్నారని చెప్పారు. గతంలో ఫాంహౌజ్‌లో ఒక యువకుడు అనుమానాస్పదంగా చనిపోయిన విషయాన్ని బండి ప్రస్తావించారు. దీనిపై నోరు మెదపలేదని.. ఆ కేసు ఏమైందో కూడా తెల్వదన్నారు. ఇవన్నీ అయిన తరువాత కూడా పరిస్థితి బాగుండటం లేదని.. తాంత్రికుడి సూచన మేరకు టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చారని ఆరోపించారు. తన కోసం, తన కుటుంబం కోసం ఎవరు నాశనమైనా నష్టం లేదనే భావనతో క్షుద్ర పూజలు చేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## కోమటిరెడ్డిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి బండా పురుషోత్తం రెడ్డి

మునుగోడు. వార్త మిర్రర్ :18 వేల కోట్ల రూపాయల కాంట్రాక్ట్ కోసమే బిజెపిలో చేరినట్లు ఒప్పుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి డిమాండ్ చేశారు శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మీడియా సాక్షిగా కాంట్రాక్ట్ వచ్చిన తర్వాతనే బిజెపిలో చేరినట్లు స్వయంగా రాజగోపాల్ రెడ్డి ఒప్పుకున్నాడని అన్నారు. ఇన్నాళ్లు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజీనామా చేశానని చెప్పుకుంటున్న మాటల్లో నిజం లేదని అర్థమైంది అన్నారు ప్రజలు ఈ వాస్తవాన్ని గ్రహించి మోసగాడైన రాజగోపాల్ రెడ్డి కి ఉప ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రావిరాల కుమారస్వామి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎరుకొండ శ్రీనివాస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బండారు వెంకన్న ఒకటవ వార్డు సభ్యుడు పందుల నరసింహ మాద గోని దేవలోకం పెరుమాళ్ళ ప్రణయ్ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## యూత్ కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి భారీ చేరికలు

మునుగోడు. వార్త మిర్రర్ : మునుగోడు మండలానికి చెందిన యూత్ కాంగ్రెస్ మరియు సోషల్ మీడియా ఇంచార్జ్ నాయకులు సునీల్ సులేమాన్ ఆధ్వర్యంలో దాదాపు 200 మంది మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బిజెపిలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్వాయి జితేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్ సాగర్ల లింగస్వామి యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ సునీల్ సులేమాన్ జిట్టగోని సైదులు (పండ్లబండి ) జీడిమడ్ల సురేందర్ ఊరు పక్క వంశీ మండల నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు



## రెస్టారెంట్ ను ప్రారంభించిన తీగల కృష్ణారెడ్డి

హస్తినాపురం ...వార్త మిర్రర్ : హస్తినాపురం ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని దిల్సుఖ్నగర్ లో కృతుంగ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాలానికి అనుగునంగా వచ్చే మార్పులతోపాటు, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నాణ్యమైన భోజనం అందించే ఇలాంటి కొత్త రకమైన హెూటల్స్ రావడం ఎంతో అభినందనీయం అని అన్నారు



## ప్రముఖ పారిశ్రామికవేత్త. వి ఎన్ గౌడ్ రఘునందన్ రావు ఆధ్వర్యంలో బీజేపీలో చేరిక

యాదాద్రి వార్త మిర్రర్ : సంస్థాన్ నారాయణపూర్ వాస్తవ్యులు యాదాద్రి భువనగిరి జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారి ప్రముఖ పారిశ్రామికవేత్త. వి ఎన్ గౌడ్. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు సమక్షంలో బిజెపిలో చేరిక. వి ఎన్ గౌడ్ ఆధ్వర్యంలో 50 మంది బిజెపిలో చేరారు. బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గ నాయకులు దోనూరి వీరారెడ్డి బి ఎన్ గౌడ్ చేరికను అభినందించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మునుగోడు ఉప ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థి ఆందోజు శంకరాచారి అధిక మెజారిటీతో గెలుపు పొందుతారని చింతలపల్లి బూత్ కమిటీ కమిటీ అధ్యక్షుడు కొప్పు శ్రీకాంత్



వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 8 : మునుగోడు ఉప ఎన్నికల్లో బిసి సామాజిక వర్గానికి చెందిన ఆందోజు శంకరాచారిని ప్రకటించినందుకు బి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు మునుగోడు నియోజకవర్గ ప్రజలారా గమనించి 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసిన పార్టీలు నాయకులు లేరు కాబట్టి మన సామాజిక వర్గానికి చెందిన బిసి అభ్యర్థి ఆందోజు శంకరాచారిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని చింతలపల్లి బూత్ కమిటీ అధ్యక్షులు కొప్పు శ్రీకాంత్ కోరారు.

## మునుగోడు గడ్డమీద కూసుకుంట్ల విజయం ఖాయం

### టిఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి గడ్డం నరేష్



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడు గడ్డమీద గులాబీ జెండా ఎగరడం ఖాయమని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం ప్రజల గుండెల్లో నిలిచారు అని మండలం టిఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి గడ్డం నరేష్ అన్నారు.కెసిఆర్ పెట్టిన పథకాలు మిషన్ భగీరథ గాని కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ఆసరా పింఛన్ రైతుబంధు రైతు బీమా ఇలాంటి పథకాలు ఎన్నో ఆదర్శంగా నిలిచాయి.ప్రజల మనసులో కేసీఆర్ నిలిచాడు. మునుగోడు అభివృద్ధి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తోనే సాధ్యమైతదన్నారు.కాంగ్రెస్ బిజెపిలు ఎన్ని కుట్రలు చేసినా డిపాజిట్ కూడా దక్కదు మునుగోడు గడ్డమీద గులాబీ జెండా ఎగురవేయడం కాయం అన్నారు. కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు గా ఆయన గెలుపు కోసం నిరంతరం పోరాడుతామని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో శనివారం రోజున గ్రామస్థాయి విస్తృతస్థాయి సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల ఇంచార్జ్ గంగ్ర సత్యనారాయణ రావు,పిసిసి మెంబర్ చలమల్ల కృష్ణారెడ్డి విచ్చేసి మాట్లాడుతూ మండల కేంద్రంలో కార్యకర్తలు ఎలాంటి ప్రలోభాల గురికాకుండా ఏ పార్టీలోకి వెళ్ళకూడదని మునుగోడు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని కష్టపడి పనిచేసే గెలిపించాలని అన్నారు. వార్డు మెంబర్లను సర్పంచులను గ్రామస్థాయి మండల స్థాయి నాయకులను అంగట్లో పశువులను కోన్నట్లుగా కొంటున్నారని. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరమైన విషయమని అపహస్యం చేసిన వారు అవుతున్నారన్నారు. ప్రజలు ప్రత్యేక దృష్టి పెట్టి తగిన గుణపాఠం చెప్పాలని మునుగోడు గడ్డ అంటేనే చైతన్యవంతమైన ప్రాంతమని ఎంతోమంది వీరులు ఈ ప్రాంతం నుండి ప్రజల కోసం అమరత్వం పొందారని. ఈ ప్రాంతంలో డబ్బు సంస్కృతి మంచి సంప్రదాయం కాదని అన్నారు. అనంతరం కంకణాలగూడెం,శేరిగూడెం గ్రామాల నుండి 9 మంది పార్టీలో కండువ కప్పి ఆహ్వానించారు. గడ్డం మురళీధర్ రెడ్డి,రాసమల్ల యాదయ్య, మహమ్మద్ అక్బర్ అలీ, జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,ఏపూరి సతీష్,కరంటోత్ ప్రజ్ఞా నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ,రత్తుపల్లి యాదయ్య,గుత్తా రవీందర్ రెడ్డి,జక్కిడి చంద్రారెడ్డి,మీనుగు గోపాల్,మైలారం రాములు, గుండుమల్ల మల్లేష్,చెక్క నాగభూషణం, బొమ్మరబోయిన రవి,ఎర్రోళ్ల లక్ష్మయ్య,ఎండి ముసాఖాన్,ఎండి యూసుఫ్ ఖాన్,ఎర్రోళ్ల లింగస్వామి, చిలువేరు నరసింహ, అందె నరేష్,చిలువేరు రమేష్, నేనావత్ లక్ష్మణ్,చెరుకుపల్లి భాస్కర్,బోయిన యాట్టయ్య, మెగావాత్ బిచ్చ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఉపఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలి:ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్‌రెడ్డి

మర్రిగూడ, వార్త మిర్రర్ : మునుగోడులో జరుగనున్న ఉప ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా టీఆర్ఎస్ అధిష్టానం మంత్రులకు ,ఎమ్మెల్యే లకు పలు గ్రామాల బాధ్యతలను అప్పగించింది. దీంట్లో భాగంగా మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడ మండలం యరగండ్ల పల్లి ,అజ్జిలపురం గ్రామాలకు రంగా రెడ్డి జిల్లా టి.అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు,ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డికి కేటాయించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే యరగండ్లపల్లి ,అజ్జిలపురం గ్రామాలల్లో యాచారం జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య ,మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగన్ లతో కలసి పర్యటించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. పార్టీ అభ్యర్థి భారీ గెలుపే లక్ష్యంగా ఓటర్లను చైతన్య పరచాలని సూచించారు.అధికార టీఆర్ఎస్ పార్టీ మునుగోడు అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ప్రకటించిందన్నారు. ఉద్యమకారుడిగా పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగుతూ, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డినే అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుకుంటూ స్థానిక నాయకులు, కార్యకర్తల ను కోరారు. ఉప ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి కి డిపాజిట్ దక్కకుండా తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.రాజగోపాల్ రెడ్డి కేవలం స్వార్థ ప్రయోజనాల కోసమె రాజీ నామ చేసి ఉప ఎన్నికల కు తెరలేపాడన్నారు. అనంతరం మై లరపు వెంకటయ్య ఆధ్వర్యంలోసుమారు 20 మంది కాంగ్రెస్ పార్టీ కి చెందిన కార్యకర్తలను టి.ఆర్.ఎస్(బి.ఆర్.ఎస్)లోకి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి



ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాడెం శాంతమ్మ వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దం శ్రీనివాస్ ,వార్డు సభ్యులు వలంల్ల రజిత యాదయ్య, వనపర్తి నర్సింహ్మ,ముక్కం దర్శన్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు సీత నర్సింహ్మ, సీనియర్ నాయకులు వనపర్తి వెంకటయ్య, మెరుగు మురళి,వలంల్ల సంతోష్,పొలగోని రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# నో డౌట్.. టీమిండియా తదుపరి కెప్టెన్ అతనే: హర్భజన్ సింగ్

న్యూఢిల్లీ: టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాపై దిగ్గజ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. టీమిండియా తదుపరి కెప్టెన్ హార్దిక్ పాండ్యానేనని, ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదని అభిప్రాయపడ్డాడు. ఆసియా కప్‌లో భాగంగా దాయాది పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శన చేసి జట్టుకు అద్భుత విజయాన్ని అందించిన హార్దిక్ పాండ్యాపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఓ మీడియా చానెల్‌తో మాట్లాడిన హర్భజన్ సింగ్.. పాండ్యా బ్యాటింగ్ మరో స్థాయిలో ఉంటుందని, గాయాల తర్వాత ఎంతోగానో శ్రమించి తిరిగి ఫామ్‌లోకి వచ్చాడని కొనియాడాడు.

### తదుపరి కెప్టెన్..

టీమిండియాకు విజయం సాధించి తీరుతానన్న భరోసాతో కనబడుతున్నాడని, అతను భారత జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టడం త్వరలోనే చూస్తామని భజ్జీ ప్రశంసించాడు. ఇటీవల టీ20 మెగా టోర్నీలో, పాకిస్థాన్ మ్యాచ్‌లోనూ అతను ఆట అద్భుతంగా ఉందన్నాడు. టీమిండియా కెప్టెన్ అయ్యేందుకు అన్ని సామర్థ్యాలు అతనిలో ఉన్నాయన్నాడు. 'ఇప్పుడు పాండ్యాలో మరో కోణాన్ని మనం చూస్తున్నాం. ధోనీలా మారుతున్నాడు. చాలా కూల్‌గా, స్థిరంగా కనిపిస్తున్నాడు. బ్యాటింగ్ కూడా బాగుంది. మన సామర్థ్యంపై మనకు విశ్వాసం ఉన్నప్పుడే ఇలా మారగలం. అతను కెప్టెన్ కావాలి. తప్పకుండా అయి తీరుతాడు" అని భజ్జీ విశ్వాసం వ్యక్తం చేశాడు.

### మంచి నిర్ణయం..

రిషభ్ పంత్‌ను కాదని దినేశ్ కార్తీక్‌ను ఆడించడాన్ని హర్భజన్ సింగ్ సమర్థించాడు. ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు రాగా.. భజ్జీ ఒక్కడే ద్రవిడ్ అండ్ కో తీసుకున్న ఈ నిర్ణయాన్ని ట్విటర్ వేదికగా సమర్థించాడు. దినేశ్ కార్తీక్‌ను తీసుకోవడానికి గల కారణం ఏంటో కూడా చెప్పాడు. 'దినేశ్ కార్తీక్, హార్దిక్ పాండ్యా ఇద్దరూ డౌన్‌ది ఆర్డర్‌లో బ్యాటింగ్ చేస్తారు. ఈ జోడీని ఎదుర్కోవడం ప్రత్యర్థి బౌలర్లకు కత్తి మీద సామే.'అంటూ భజ్జీ టీమ్‌మేనేజ్‌మెంట్ నిర్ణయాన్ని కొనియాడాడు.

### ధోనీని గుర్తు చేస్తూ..

గత ఆదివారం పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో చెలరేగి హీరో



అయ్యాడు. తొలుత బౌలింగ్‌లో 25 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసిన పాండ్యా.. ఆ తర్వాత బ్యాటింగ్‌లోనూ సత్తా చాటాడు. మ్యాచ్‌లో తీవ్ర ఉత్కంఠ ఉన్నప్పటికీ విన్నింగ్ సిక్స్‌తో భారత్‌కు అద్భుత విజయాన్ని అందించాడు. 2011 ప్రపంచకప్ ఫైనల్‌లో ధోనీ సిక్స్ నాటి రోజుల్ని గుర్తుచేశాడు. ఈ క్రమంలోనే అతని పేరు మారు మోగుతోంది.

### హంకాంగ్‌తో పోరు..

టోర్నీలో అత్యంత బలహీన జట్టు, క్వాలిఫయర్స్ ద్వారా ఆసియా కప్‌నకు అర్హత సాధించిన హాంకాంగ్‌ను రోహిత్ సేన ఢీకొనబోతోంది. గ్రూప్-ఎలో భారత్, పాక్ కాకుండా ఉన్న మూడో జట్టు హాంకాంగే. తీవ్ర ఒత్తిడితో కూడిన పాక్ పోరు తర్వాత.. భారత్ ఈ మ్యాచ్‌ను ప్రశాంతంగా ఆడుకోవడానికి అవకాశముంది. ఒక రకంగా సూపర్-4 దశకు ముందు దీన్ని టీమ్ ఇండియాకు ప్రాక్టీస్ మ్యాచ్‌లా భావించవచ్చు. హాంకాంగ్ స్థాయికి ఈ మ్యాచ్‌లో కాస్త పోటీ ఇచ్చినా విషయమే. ఆ జట్టులో ఎక్కువగా భారత్, పాకిస్థాన్ సంతతికి చెందిన ఆటగాళ్లున్నారు.

# టీ20 ప్రపంచకప్‌లో బుమ్రా స్థానంలో బరిలోకి దిగేది అతనే..! మూడు రోజుల్లో ఆస్ట్రేలియాకు

దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ముగిసిన తర్వాత %u%20 ప్రపంచకప్‌కు ముందస్తుగా సన్నద్ధమయ్యేందుకు రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా ఆస్ట్రేలియాకు వెళ్లిన సంగతి తెలిసిందే. రాహుల్ ద్రావిడ్ నేతృత్వంలోని మొత్తం 14మంది ఆటగాళ్లు, కోచింగ్ స్టాఫ్ సభ్యులు రెండ్రోజుల క్రితమే విమానంలో ఆసీస్ చేరుకున్నారు. ఇకపోతే గాయం కారణంగా దూరమైన జస్ప్రీత్ బుమ్రా స్థానంలో ఎవరూ ఆస్ట్రేలియాకు వెళ్తారో అనేది డైలామా ఉంది. పీటీఐ ప్రకారం..బుమ్రా స్థానంలో జట్టులో చేరే ప్లేయర్ ఎవరనేదానిపై సెలెక్టర్లు ఇప్పటికే ఓ నిర్ణయానికొచ్చారని తెలుస్తోంది. బుమ్రా స్థానంలో మహమ్మద్ షమీ టీ20 ప్రపంచకప్ జట్టులోకి రాబోతున్నాడని, అతను 3 రోజుల్లో ఆస్ట్రేలియాకు బయలుదేరనున్నాడని విశ్వసనీయ సమాచారం. ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు అతను కరోనా బారిన పడడంతో ఆసీస్, దక్షిణాఫ్రికా సిరీస్లకు షమీ దూరమైన సంగతి తెలిసిందే. ఇక రిజర్వ్ ప్లేయర్ అయిన షమీ పట్ల విశ్వాసముంచుతూ సెలెక్టర్లు అతన్ని జట్టులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. నిలకడగా రాణిస్తున్నప్పటికీ టీమిండియా టీ20 సెటప్‌లో గత కొన్ని నెలలుగా షమీకి ఛాన్స్‌లు ఇవ్వట్లేదు. 2021 నవంబర్ నుంచి ఒక్క అంతర్జాతీయ టీ20 కూడా షమీ ఆడలేదు. ఈ దశలో టీమిండియా చాలా మంది యువ పేసర్లతో ప్రయోగాలు చేసింది. ఇకపోతే గాయం కారణంగా సౌతాఫ్రికా సిరీస్‌కు జస్ప్రీత్ బుమ్రా దూరమైనప్పటికీ.. సిరాజ్‌ను తీసుకున్న టీమిండియా మేనేజ్ మెంట్ షమీని మాత్రం తీసుకోలేదు. టీ20 ప్రపంచకప్‌కు ముందు దక్షిణాఫ్రికాతో జరిగే వన్డేల్లో షమీ ఆడతాడనుకుంటే అది కూడా జరగలేదు. దీంతో అతను టీ20 ప్రపంచకప్‌కు సెలెక్ట్ అవ్వడం దాదాపు కష్టమేనంటూ ఊహాగానాలు అందుకున్నాయి. అయితే అనుభవమున్న ప్లేయర్ కాబట్టి అతన్ని జట్టులోకి తీసుకోవడమే ఉత్తమం అని సెలెక్టర్లు భావించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం టీ20 ప్రపంచకప్ రిజర్వ్ ఆటగాళ్లలో షమీ, దీపక్ చాహర్ ఉన్నారు.

### అక్టోబర్ 23న పాక్ వర్సెస్ ఇండియా మ్యాచ్

ఆస్ట్రేలియాలో జరగనున్న టీ20ప్రపంచకప్ కోసం రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు గురువారం తెల్లవారుజామున ఆస్ట్రేలియాకు బయలుదేరింది. 2007లో తొలిసారిగా టీ20 వరల్డ్ కప్ నిర్వహించగా.. అప్పుడు భారత్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఇక 15ఏళ్ల నిరీక్షణకు తెరదించే వేళయింది. మరోసారి ట్రోఫీ ముద్దాడాలని భారత్ ఉవ్విళ్లూరుతుంది. ప్రపంచకప్‌లో భాగంగా అక్టోబర్ 23న పాకిస్థాన్‌తో మ్యాచ్ ద్వారా వరల్డ్ కప్ టోర్నీని భారత్ ప్రారంభించనుంది. సూపర్ 12దశకు ముందు భారత జట్టు రెండు వార్మప్ మ్యాచ్‌లు కూడా ఆడనుంది. అక్టోబర్ 17న ఆస్ట్రేలియాతో, అక్టోబర్ 19న న్యూజిలాండ్‌తో వార్మప్ మ్యాచ్‌లు ఆడి వరల్డ్ కప్ బరిలోకి జట్టు దిగనుంది.

### రోహిత్ ఒపినియన్ ఏంటంటే?

ఇటీవల దక్షిణాఫ్రికా టీ20 సిరీస్ తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడుతూ.. ఆస్ట్రేలియాలో బుమ్రా స్థానంలో ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పాడు. ముందు మనకు ఎలాంటి కాంబినేషన్ కావాలో చూసుకోవాలి. బుమ్రాను మేం ఎలా ప్రయోగించాలనుకున్నామో దాని మీద మాకో స్పష్టత ఉంది. అలా మా ప్లాన్స్ అమలు చేసేందుకు సరిపడా బౌలర్‌ను కనుగొనాలి. ఆస్ట్రేలియాలో బౌలింగ్ చేసిన అనుభవం కాస్త ఉండాలి. అయితే ఆస్ట్రేలియాకు వెళ్లాక ఒకసారి అక్కడ బౌలింగ్, పిచ్‌లు ఎలా ఉన్నాయి.. ఎవరైతే సెట్ అవుతారు అదంతా చూశాక ఓ నిర్ణయానికొస్తాం.' అని రోహిత్ శర్మ అన్నాడు.



# అల్లందేవి చెర్వు గ్రామం నుండి బిజెపిలోకి భారీ చేరికలు

## రాజగోపాల్ రెడ్డి, రఘునందన్ రావు సమక్షంలో..

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలోని స్థానిక జైహింద్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశన్నీ నిర్వహించగా. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తాజా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు విచ్చేసి. మండలంలోని అల్లందేవి చెరువు గ్రామం నుండి వివిధ పార్టీల కుటుంబాలను కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అల్లందేవిచెరువు,నాగవారిగూడెం గ్రామం మొత్తం 150 మంది వివిధ పార్టీల నుండి వారి సమక్షంలో చేరారు.



# వెలికి తీయాలే గానీ టీమిండియాలో నాలుగైదు ఇంటర్నేషనల్ టీంలు బయటికొస్తాయి

శిఖర్ ధావన్ నేతృత్వంలోని భారత వన్డే జట్టును తాము సెకండరీ టీంగా పరిగణించబోమని దక్షిణాఫ్రికా లెఫ్టార్మ్ స్పిన్నర్ కేశవ్ మహారాజ్ అన్నాడు. ఎందుకంటే భారత్‌లో చాలా ట్యాలెంటెడ్ ప్లేయర్లు ఉన్నారని, ఒకేసారి నాలుగైదు అంతర్జాతీయ జట్లను రూపొందించగల కెపాసిటీ టీమిండియాలో ఉందని అతను కితాబిచ్చాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భారత్ తొలి వన్డేలో ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. 'నేను భారత వన్డే జట్టుని రెండో స్థాయి టీంగా అసలు భావించను. భారత జట్టులో చాలా ట్యాలెంట్ ఉంది. ఏకంగా నాలుగైదు వరల్డ్ క్లాస్ టీంలు టీమిండియాకు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి.' అని కేశవ్ అన్నాడు. 'చాలా మంది ఐపీఎల్లో ఆడిన అనుభవాన్ని కలిగి ఉన్నారు. ఇంకా ఇంటర్నేషనల్ అనుభవం ఉన్నవారు కూడా ఉన్నారు. టీమిండియాకు వరల్డ్ క్లాస్ ప్లేయర్లకు కొదవే లేదు. భారత్‌పై ఆడటం ఎల్లప్పుడూ చాలా ఆనందంగా ఉంటుంది. సహజంగానే భారత్ లాంటి టీంతో ఆడాల్సినప్పుడు మనల్ని మనం మరింత సవాల్ చేసుకుంటూ సిద్ధం కావాల్సి ఉంటుంది. ఎందుకుంటే ప్రపంచ స్థాయి బ్యాటింగ్ లైనప్‌తో భారత జట్టు చాలా భీకరంగా కన్పిస్తుంటుంది' అని మహారాజ్ అన్నాడు. ఒకప్పుడు ప్రపంచంలోనే నంబర్ వన్ %u%20 బౌలర్‌గా ఉన్న తబ్రైజ్ షమ్సీని తొలి వన్డేలో భారత బ్యాటర్లు ఈజీగా ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. అతను తాను వేసిన ఎనిమిది ఓవర్లలో ఏకంగా 89పరుగులిచ్చాడు. అయితే షమ్సీ పేలవ బౌలింగ్‌ను మహారాజ్ వెనకేసుకొచ్చాడు. 'షమ్సీ నిజంగా పేలవమైన బౌలింగ్ కలిగి ఉన్నాడని నేను అనుకోను. బౌలింగ్ ఎల్లవేళాలా అనుకూలంగా పడాలని ఎవరూ అనుకోకూడదు. గణాంకాలు చూసి కూడా నిర్దిష్ట అభిప్రాయానికి రాకూడదు. భారత బ్యాటర్లు ఒకరి బౌలింగ్లో పరుగులు దండుకోవాల్సి వచ్చింది. దురదృష్టవశాత్తూ షమ్సీ బౌలింగ్ వారికి ఆ రోజు కాస్త వీలు చిక్కింది. ఏదేమైనా షమ్సీ ఒకరోజు బాగా ఆడకుంటే తనను తాను సాన బెట్టుకుని తర్వాతి మ్యాచ్‌లో తానేంటో చూపిస్తాడు.' అని మహారాజ్ పేర్కొన్నాడు. రాంచీలో జరగనున్న రెండో వన్డే కోసం చాలా ఎదురుచూస్తున్నానని.. వీలు చిక్కితే మహేంద్ర సింగ్ ధోనీతో ఓసారి మాట్లాడాడానికి ప్రయత్నిస్తానని చెప్పాడు. ధోనీతో కలిసి ఆడే అవకాశం తనకు లేదు కనీసం ఓసారి మాట్లాడే అవకాశమన్న దొరికితే చాలు అని కేశవ్ పేర్కొన్నాడు. కెప్టెన్సీ పరంగా, మైదానంలో అతని ప్రశాంతత పరంగా అతని నేర్చుకోవాల్సింది చాలా ఉన్నాయి' అని మహారాజ్ కితాబిచ్చాడు.



# టీమిండియాకు షాక్.. మరోసారి గాయంతో దూరమైన దీపక్ చాహర్.. అతని స్థానంలో ఎవరంటే?

ప్రస్తుతం దక్షిణాఫ్రికాతో టీమిండియా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడుతున్న సంగతి తెలిసిందే. ఇక ఈ సిరీస్ కోసం టీమిండియా జట్టుకు ఎంపికైన భారత స్టార్ బౌలర్ దీపక్ చాహర్ మరోసారి గాయపడి సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. బ్యాక్ స్టిఫ్ నెస్ కారణంగా అతను జట్టుకు దూరమయ్యాడు. అతని స్థానంలో స్పిన్ ఆల్రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను బీసీసీఐ రిప్లేస్ చేసింది. ఇప్పటికే ఈ సిరీస్‌లో భారత్ 0-1తో వెనుకబడి ఉంది. ఇండియాకు రెండో వన్డే చాలా కీలకమైంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే ఇండియా సిరీస్ నిలుపుకోగలుగుతుంది. ఇక ఈ వన్డేకు ముందు వాషింగ్టన్ సుందర్ జట్టులో చేరాడు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038